క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విజయపురిసౌత్: విజయపురిసౌత్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ఏకోనాంపేట, నారాయణ రెడ్డి పురం, విజయపురిసౌత్ గ్రామాలలో సోమవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మాచర్ల ఏపీసీపీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ రామయ్య ఆదివారం తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుగుతున్న కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

హెచ్‌ఐవీపై అవగాహన



దాచేపల్లి : ఎయిడ్స్ వ్యాధి నివారణపై ఆదివారం కళాజాత బృందం కళాకారులు ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక లైబ్రరీ సెంటర్‌లో హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఎయిడ్స్ వ్యాధి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అవగాహన ద్వారానే హెచ్‌ఐవీని దూరం చేయవచ్చునని రీడ్స్ సంస్థ ప్రతినిధి కొమలి అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగేశ్వరరావు, కోటేశ్వరి, గీతా, యలమంద, కళాకారులు మల్లిఖార్జునరావు, శివరామకృష్ణ, కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నగర సంకీర్తన



గురజాల : పట్టణంలో వేంచేసియున్న మహిమానిత్వ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి చిత్రపటాన్ని ఆదివారం నగర సంకీర్తన చేపట్టారు. శివదీక్ష స్వాముల ఆధ్వర్యంలో నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల చిత్రపటాలను పట్టుకని సంకీర్తనతో పాటు జోలె పట్టుకుని భిక్షాటన నిర్వహించారు. జోలెలో బియ్యం, బెల్లం, పండ్లు, పప్పు, ఉప్పు తదితరాలు భక్తులు అందించారు. ఈ విధంగా వచ్చిన సరుకులను స్వామి వార్లకు సద్ది కార్యక్రమంలో ఉపయోగించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

విశ్వహిందూ పరిషత్ ప్రముఖ్‌ల నియమకం

దాచేపల్లి : విశ్వహిందూ పరిషత్ మండల మహిళ విభాగంలో పలువురు ప్రముఖ్‌లను నియమించినట్లు మండల ప్రముఖ్ మల్లెమారపు నాగేశ్వరరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళ విభాగం ప్రముఖ్‌లుగా మల్లెమారపు నాగలక్ష్మి, సహ ప్రముఖ్‌గా జినుగు అంకమ్మ, సభ్యులుగా ముప్వల దుర్గా మల్లేశ్వరి, వేముల భారతి, మునగా విజయలక్ష్మి, యరమోతు లక్ష్మి తదితరులను నియమించినట్లు ఆయన వెల్లడించారు.

నేడు కల్యాణ మండపం ప్రారంభం

మాచర్ల: మండలంలోని బోదిలవీడు గ్రామంలో పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మండపాన్ని ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం ప్రారంభించనున్నట్లు గ్రామ సర్పంచ్ పంగులూరి లక్ష్మయ్య ఆదివారం తెలిపారు. కోటి రూపాయలతో నిర్మించిన కల్యాణ మండపాన్ని ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారన్నారు. డీఎంఎఫ్ నిధుల ద్వారా నిర్మాణం చేసినట్లు తెలిపారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా రూ.20లక్షలతో నిర్మించిన సీసీరోడ్డు పనులనూ ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

సత్రం అధ్యక్షుడిగా రామోహన్‌రావు

పిడుగురాళ్ల: చిత్తూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి వారి క్షేత్ర ఆవరణలోని ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడిగా రెండోసారి పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన పచ్చిపులుసు రామోహన్‌రావు ఏకగ్రీంగా ఎన్నికైనట్లు ఆయన ఆదివారం తెలిపారు. కాణిపాక సత్రంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అందులో భాగంగా తనను రెండోసారి కుడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రామోహన్‌రావు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా అచ్యుత రామ సుబ్బారావు, కోశాధికారి కామిశెట్టి రాజేంద్రప్రసాద్‌లు ఎన్నికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య ప్రముఖులు వారిని అభినందించారు.

ఏపీ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా జానీ

సత్తెనపల్లి: ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు షేక్ జానీ నియమితులయ్యారు. ఆదివారం ఆయన నియామక ఉత్తర్వులు అందుకున్నారు. తనపై ఎంతో నమ్మకంతో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించిన అసోసియేషన్ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎస్సీ కాలనీలో నిర్మించిన సిమెంట్ రోడ్డు



ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కుళాయి ద్వారా నీరుపట్టుకుంటున్న మహిళ



విద్యుత్ సబ్‌స్టేషన్

అభివృద్ధిలో దూసుకెళుతున్న శ్రీనగర్ గ్రామం

- తండ్రి, తనయుల హయాంలో అభివృద్ధి పరుగులు
- గ్రామం అంతా సిమెంట్ రోడ్లు
- ఇంటింటికి తాగునీరు సరఫరా
- నవరత్నాల పథకాల ద్వారా రూ.11.39 కోట్లు
- అభివృద్ధి పనులకు దాదాపు రూ.5 కోట్లు

దాచేపల్లి : నాడు తండ్రి.. నేడు తనయుడి హయాంలో శ్రీనగర్ గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తుంది. నాడు తండ్రి ఈ గ్రామానికి తాగు నీరు, కరెంట్ అందిస్తే నేడు తనయుడు సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టించారు. దాచేపల్లి మండలం శ్రీనగర్ గ్రామం దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో శరవేగంగా అభివృద్ధి చెందింది. సీఎం జగన్ ప్రభుత్వంలో ఈ గ్రామంలో రూ.11.39 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి చేరితే, దాదాపు రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. అద్దంకి-నార్కెట్‌పల్లి హైవేని ఆనుకుని ఉన్న ఈ గ్రామ



నాడు-నేడు ద్వారా ఆధునీకరణ చేసిన ప్రభుత్వ పాఠశాల

జనాభా 2,500 ఉండగా 1,850 మంది ఓటర్లు ఉన్నారు.
2004లో దివంగత మహానేత వైఎస్సార్ ఈ గ్రామంలో జరిగిన ప్రజాపథం కార్యక్రమంలో పాల్గొనగా సీఎం జగన్ ఓదార్పు యాత్రలో భాగంగా ఈ గ్రామంలో పర్యటించారు. వైఎస్సార్ హయాంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించి దండి వాగు ఎత్తిపోతల పథకానికి 18 గంటల కరెంట్ సరఫరా అందించారు. అదే విధంగా సురక్షిత మంచినీటి పథకం ద్వారా గ్రామస్తులకు తాగునీరు అందించారు.

ఇది కదా.. అభివృద్ధి

అభివృద్ధి పనులు ఇలా..

- శ్రీనగర్ గ్రామంలో రూ.1.10 కోట్ల వ్యయంతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం
- ఇంటింటికి తాగునీరు అందించేందుకు రూ.31లక్షలతో పైపులైన్లు నిర్మాణం
- గ్రామంలోని చెరువు రూ.5 లక్షలతో ఆధునీకరణ
- గ్రామంలో రూ.8 లక్షలతో గ్రావెల్ రోడ్లు
- నాడు-నేడు కార్యక్రమం ద్వారా రూ.30 లక్షలతో ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ
- గ్రామం నుంచి పొలాలకు వెళ్లే బాటలు రూ.6 లక్షలతో అభివృద్ధి
- గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.2.50 లక్షలతో బోర్లు ఏర్పాటు
- రూ.కోటి విలువ చేసే భూమిలో 94 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ
- రూ.1.20 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం (వైఎస్సార్ హయాంలో)
- రూ.1.50 కోట్లతో మంచినీటి ట్యాంకుల నిర్మాణం (వైఎస్సార్ హయాంలో)

తండ్రి, కొడుకు మా గ్రామాన్ని అభివృద్ధి చేశారు..



దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా గ్రామాన్ని అభివృద్ధి చేశారు. 2004 నుంచి 2009 వరకు మా గ్రామం అభివృద్ధి చెందింది. వైఎస్సార్ మరణం తరువాత టీడీపీ హయాంలో గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. మళ్లీ జగన్ సీఎం అయిన తరువాత ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతో సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు మా గ్రామంలో బాగా జరిగాయి.
కూసం నాగిరెడ్డి, సర్పంచ్, శ్రీనగర్

సంక్షేమం..అభివృద్ధి మా కుటుంబాలను నిలబెట్టాయి..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మా కుటుంబాలను నిలబెట్టాయి. మా ఎస్సీ కాలనీలో పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి పథకాలు అందాయి. మా కాలనీలోని పాఠశాలను కార్పొరేట్ పాఠశాలగా తీర్చిదిద్దారు. మా కాలనీలో రోడ్లు వేసి అభివృద్ధి చేశారు. ప్రతి ఇంటికి లబ్ధి జరగటం వలన మళ్లీ జగనన్నకే మా మద్దతు ఉంటుంది.
కాటుపల్లి శ్రీకాంత్, స్థానికుడు

ప్రజలకు సేవ చేసే భాగ్యం కలిగింది..



జగనన్న ప్రభుత్వంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం దొరకటం అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి పథకాన్ని నేరుగా ప్రజల ఇంటి కెళ్లి అందిస్తున్నాను. వృద్ధులు, దివ్యాంగులకు ఇంటికే వెళ్లి పింఛన్ డబ్బులు ఇస్తుంటే జగనన్నని దేవుడితో పోలుస్తున్నారు. వలంటీర్‌గా ఉద్యోగం చిన్నదే అయినా ప్రజల్లో గౌరవం చాలా ఎక్కువగా ఉంది.
జరపాల చిన్న కోటయ్య, వలంటీర్

సీఎం జగన్‌కు మీ ఆశీస్సులు అందించాలి

ప్రభుత్వ విప్ పీఆర్కే



రెంటచింతలలో పర్యటిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రెంటచింతల: రాష్ట్ర ప్రజలకు 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పకుండా ప్రతి ఒక్క హామీని అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న సార్వత్రిక ఎన్నికలలో మీ చల్లని ఆశీస్సులు, దీవెనలు అందించాలని ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం రెంటచింతలలో ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో నిజాయితీతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి అందజేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం జగన్ ప్రభుత్వం మారుమూల గ్రామాలలోనూ పార్టీలకు అతీతంగా అర్హులైనం లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ఒక్క అవకాశం ఇస్తే మీ కుటుంబాలకు మేలుచేస్తానని చెప్పిన సీఎం జగన్ చెప్పిన మాట తప్పకుండా అమలుచేస్తుంటే, చంద్రబాబు ఆయన అబద్దాలతో పచ్చమీడియా ద్వారా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా, రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నా మళ్లీ జగనన్నను గెలిపించుకుందామన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం నీతి నిజాయితీతో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న సీఎం జగన్‌కు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పేర్ల చౌడమ్మ, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, తాజా మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, పల్నాడు జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉమ, వైస్ ఎంపీపీ ఏరువ శౌర్రెడ్డి, పార్టీ నేతలు ఇన్నారెడ్డి, ముత్తయ్య, ఓబుల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి,నారపరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కిశోర్, తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

ఘనంగా సాగర్‌మాత దేవాలయంలో పతాకావిష్కరణ



సాగర్‌మాత దేవాలయంలో పతాకావిష్కరణ చేసి మాట్లాడుతున్న ఫాదర్ బాలస్వామి

విజయపురిసౌత్: స్థానిక సాగర్‌మాత దేవాలయంలో ఆదివారం ఫిరంగిపురం ఫాదర్ పామిశెట్టి బాలస్వామి చేతుల మీదుగా సాగర్‌మాత పతాకావిష్కరణ ఘనంగా జరిగింది. ముందుగా ఆలయంలో నవదిన జపములు, దివ్యబలిపూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల మధ్య పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో భక్తులు, విచారణ గురువులు స్తోత్ర గీతాలతో తేరు ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా ఫాదర్ బాలస్వామి మాట్లాడుతూ వచ్చే నెల 7 నుంచి 9వ తేదీ వరకు సాగర్‌మాత మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 5.30 గంటల నుంచి నవదిన జపములు, దివ్యబలిపూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాగర్‌మాత ఆలయ విచారణ గురువులు జోసఫ్ బాలసాగర్, ఫాదర్ అన్నెం జోసఫ్ తంబి, ఆలయ పెద్దలు దుగ్గెంపూడి ఇన్నారెడ్డి, జక్కిరెడ్డి చిన్నపరెడ్డి, శౌరిరాజు, ఆలేటి మరియదాసు, శౌరిబాబు, కట్టారాజు, చందు పాల్గొన్నారు.

పాస్టర్ల నూతన కమిటీ నియామకం



పాస్టర్ల నూతన కమిటీలతో పల్నాడు జిల్లా పాస్టర్ల ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ జయప్రకాష్

పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గంలోని పలు మండలాలకు నూతన పాస్టర్ల కమిటీ నియామకాలు ఆదివారం నిర్వహించినట్లు పల్నాడు జిల్లా పాస్టర్ల ఫెలోషిప్ ప్రెసిడెంట్ బిషప్ జి.జయప్రకాష్ తెలిపారు. పట్టణంలోని రెవ మాటూరు జాన్‌పాల్ మందిరంలో గురజాల నియోజకవర్గంలో మండలాల వారీగా పాస్టర్ల నూతన కమిటీలను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. అందులో గురజాల నియోజకవర్గ ప్రెసిడెంట్‌గా సందాల మరియదాసు, గౌరవ అధ్యక్షుడిగా ఆదూరి మాణిక్యరావు, దాచేపల్లి మండల ప్రెసిడెంట్‌గా మాచర్ల మోషే, గౌరవ అధ్యక్షుడిగా డి.పేతురు, జనరల్ సెక్రటరీగా పాస్టర్ వై.సతీష్, మాచవరం మండల ప్రెసిడెంట్‌గా పాస్టర్ పేరం సుందరరావు, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎల్.సాల్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఎం.జాన్‌పాల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పాస్టర్ల ఫెలోషిప్ జనరల్ సెక్రటరీ జి. ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ గ్రంధి శాలెంరాజులు పాల్గొని వారిని ఎన్నుకున్నారు.

రచ్చమల్లపాడులో నాటుసారా స్వాధీనం



నాటుసారా కలిగి ఉన్న మహిళను అదుపులోకి తీసుకున్న సెబ్ అధికారులు

వెల్దుర్తి: మండలంలోని రచ్చమల్లపాడు గ్రామంలో ఆదివారం మాచర్ల స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కిషోర్ సిబ్బందితో కలిసి దాడులు చేసి ఉడతల సావిత్రి వద్ద ఉన్న 10 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఆదివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిని మాచర్ల మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించారు. సావిత్రి ఇచ్చిన సమాచారం మేరకు పిచ్చయ్యబావి తండాకు చెందిన బాణావత్ గోవిందు నాయక్ వద్ద నుంచి నాటుసారాను తీసుకొచ్చినట్లు చెప్పటంతో గోవిందు నాయక్‌ను నిందితుడిగా చేర్చినట్లు పేర్కొన్నారు. త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

ఘనంగా అంకమ్మతల్లి తిరునాళ్ల



అంకమ్మ తల్లి ఆలయంలో పూజలు చేస్తున్న రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు

రాజుపాలెం: మండల కేంద్రంలో కొలువుదీరిన అంకమ్మతల్లి తిరునాళ్ల ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి రాజుపాలెం-గంగిరెడ్డిపాలెం భక్తులు తొలి ధాన్యపు కంకులతో పొంగళ్లు చేసి, మేళతాళాలతో బోణాలు సమర్పించారు. అమ్మవారికి చీర, సారెలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కోలాటాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మొక్కులు తీర్చుకున్న రాష్ట్ర మంత్రి అంబటి..

తిరునాళ్ల సందర్భంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. పూజారి అర్వపల్లి కోటి నారాయణమూర్తి ఆయనను ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నవోదయ ఇంగ్లీషు మీడియం పాఠశాల ఏర్పాటు చేసిన చక్కెరపొంగలి ప్రసాదాన్ని ఎమ్మెల్యే అంబటి ప్రారంభించారు. ఆయన వెంట జెడ్పీటీసీ సునీతాశ్రీనివాసరెడ్డి, సర్పంచ్ పులిబండ్ల అశోక్, లాయర్ పక్కాల సూరిబాబు, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ మర్రి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గ్రూప్-2 ప్రిలిమినరీ

సత్తెనపల్లి: గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సత్తెనపల్లి మండలం కంటిపూడి సమీపంలోని నలంద ఇంజనీరింగ్ కళాశాల, ధూళిపాళ్ల సమీపంలోని లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించారు. రెండు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1,200 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 869 మంది హాజరయ్యారు. లయోలా ఇంజనీరింగ్ కళాశాలలో 480 మందికిగాను 356 మంది హాజరు కాగా, నలంద ఇంజనీరింగ్ కళాశాలలో 720 మందికిగాను 513 మంది హాజరయ్యారు. లయోలా ఇంజనీరింగ్ కళాశాలకు సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి, నలంద ఇంజనీరింగ్ కళాశాలకు బెల్లంకొండ తహసీల్దార్ ఐఎస్ ప్రసాద్ ఇన్‌చార్జ్‌లుగా వ్యవహరించారు.

విద్యార్థులకు అల్పాహారం

పెదకూరపాడు: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక జన చైతన్యసమితి ఆధ్వర్యంలో అల్పాహారం ఆదివారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు శాఖమూరి వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు బలవర్ధకమైన ఆహారం కూడా అవసరమన్నారు. అల్పాహారం అందించిన జనచైతన్య సమితి సభ్యులను అభినందించారు. సత్తెనపల్లి డివిజన్ ఎల్ఐసీ అసోసియేషన్ అధ్యక్షుడు మంచాల రమేష్ మాట్లాడుతూ ప్రత్యేక తరగతులు జరుగుతున్న అన్ని రోజులు వారికి అల్పాహారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చియ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు, ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ, ఉపాధ్యాయులు నాగరాజు, రాధకృష్ణ, జనచైతన్యసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి విజయబెన్నిబాబు, కో-ఆర్డినేటర్ వెలితోటి అనిల్‌కుమార్, షేక్ మాబు పాల్గొన్నారు.

త్రిశక్తి దేవాలయానికి విరాళం

పెదకూరపాడు: పెదకూరపాడులో వేంచేసిన మహాలక్ష్మి, మహాసరస్వతి సమేత కన్యకాంబాదేవి దేవస్థానంలో దీప ధూప నైవేద్యాల నిమిత్తం గుంటూరు జిల్లా మంగళగిరి పట్టణానికి చెందిన కనమర్లపూడి కుచేలరావు, రమాదేవిల జ్ఞాపకార్థం వారి కుమారులు రమేష్‌కుమార్, కుటుంబ సభ్యులు రూ.50,116 ఆర్థిక సహాయం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.

నేడు మున్సిపల్ కార్యాలయం ప్రారంభం

రూ.2 కోట్లతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనం



నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలిస్తున ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు. మున్సిపల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కాసు ఆదివారం పరిశీలించి మాట్లాడుతూ సుమారు రూ.2 కోట్లతో నిర్మించిన మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ఇప్పటి వరకు పంచాయతీ కార్యాలయాన్నే మున్సిపల్ కార్యాలయంగా ఉపయోగిస్తున్నారన్నారు. ఇరుకు గదుల్లో ఉద్యోగులు ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలకు కుడా రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇదంతా గమనించి ప్రజలకు అన్ని కార్యాలయాలు ఒక్క చోటే ఉండేలా తహసీల్దార్ కార్యాలయం పక్కనే నూతనంగా మున్సిపల్ కార్యాలయం నిర్మించామన్నారు. ఇప్పుడు కార్యాలయంలోని ఏ బ్లాక్ భవనాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, మున్సిపల్ ఏఈ, వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చురుగ్గా జలజీవన్ మిషన్ పనులు



పెద్దమక్కెనలో జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులు

సత్తెనపల్లి: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసేందుకు గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ పనులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది. దీనిలో భాగంగా సత్తెనపల్లి మండలం పెద్దమక్కెన గ్రామంలో రూ.1.53 కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ పనులకు ఈ నెల 16న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు శంకుస్థాపన చేశారు. ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో చేపట్టిన ఈ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. త్వరితగతిన పనులు పూర్తి చేసి ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేయనున్నారు. అధికారుల పర్యవేక్షణలో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపడుతుండటంతో గ్రామస్తులు హర్షం వెలిబుచ్చుతున్నారు.

శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఏకాహం



నకరికల్లు: స్థానిక కొండపై వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన 24 గంటల ఏకాహం ఆదివారం ఉదయం ముగిసింది. కొండపై స్వయంభువుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనర్సింహస్వామి వారికి విశేష చరిత్ర ఉంది. మాఘ పౌర్ణమి సందర్భంగా భజన బృందం ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 24 గంటల పాటు ఏకాహం చేశారు. ఆలయ అర్చకులు కొడవటికంటి మధుసూధనాచార్యులు, పాండురంగాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి విశేష అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరిచారు. ఏకాహం ముగింపు సందర్భంగా భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అనంతరం దాతలు, భక్తులు, గ్రామస్తుల సహకారంతో మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

జగన్నాథ స్వామికి వసంతోత్సవం

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో వేంచేసియున్న సుభద్ర బలభద్ర సహిత జగన్నాథస్వామి పుష్కర కుంభాభిషేక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారికి వసంతోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు, హోమాలు, చక్రస్నానం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి వసంతోత్సవం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

29న భక్తాంజనేయస్వామి వార్షికోత్సవం

సత్తెనపల్లి: పట్టణంలోని మహారాష్ట్ర వీధిలో ఉన్న భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానం 24వ వార్షికోత్సవం ఈ నెల 29న జరుగుతుందని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. 29న ఉదయం 8 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, 8.30 గంటలకు పంచామృత స్నపన, 10 గంటలకు విశేష అలంకరణ, 11 గంటలకు తీర్థ ప్రసాద వినియోగం, 12 గంటలకు అన్నప్రసాద వితరణ జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటల నుంచి 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ, రాత్రి 8 గంటలకు శ్రీనివాస పద్మావతి కోలాట బృందం కోలాట ప్రదర్శన జరుగుతుందన్నారు.